
హైదరాబాద్ వార్త



# అసలు ధర ఒకటైతే.. ప్యాకింగ్‌పై మరోరేటు

- షాపింగ్ మాల్స్‌లో వ్యాపారుల ఇష్టారాజ్యం
- లీగల్‌మెట్రాలజీ రూల్స్‌కు విరుద్ధంగా అధిక ధరలతో స్టిక్కర్లు
- అక్రమాలను అరికట్టాలని వినియోగదారులు గగ్గోలు
- నామమాత్రపు దాడులతో సరిపెడుతున్న తూనికలు కొలతలశాఖ



హైదరాబాద్, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త: ఇటీవల కాలంలో నగరంలోని షాపింగ్స్ మాల్స్‌పై తూనికలు కొలతల అధికారులు జరుపుతున్న దాడుల్లో భారీ అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్యాకింగ్‌పై ఉన్న అసలు ధరపై అధిక ధరతో కూడిన స్టిక్కర్ అంటించి విక్రయిస్తున్నట్లు తనిఖీల్లో తేలింది. బంజారా హిల్స్‌లోని ఓ పేరుగాంచిన షాపింగ్ మాల్‌లోని తినుబండారాల దుకాణాలపై దాడులు జరుపగా మూడురెట్లు అధికంగా వసూలు చేస్తున్నట్లు తేలింది. అదే ప్రాంతంలోని మరో రెస్టారెంట్‌పై దాడులు జరపగా జీఎస్టీతో పాటు సర్వీస్ టాక్స్ పేరుతో వినియోగదారులను మోసం చేస్తున్నట్లు లీగల్ మెటరాలజీ అధికారులు గుర్తించారు. కేవలం ఇవే కాకుండా నగంలోని చాలా మాల్స్‌లో ఇదే పరిస్థితి నెలకొంది. తూనికలు కొలతల అధికా రులు పదేపదే దాడులు జరిపి జరిమానా విధించికేసులు పెట్టినా వ్యాపారుల్లో మాత్రం మార్పురావడం లేదు. దీనికి కారణం వినియోగదారుడికి జీఎస్టీ పై పూర్తిగా అవగాహన లేకపోడం, తెలిసిన వారు కూడా ప్రశ్నించకపోవడంతో వ్యాపారుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది. నగర జనం ఎక్కువగా వస్త్రాల కొనుగోలుకు గానీ, ఇంట్లోకి కావాల్సిన పదార్థాలను షాపింగ్ మాల్స్‌లోనే కొనుగోలు చేడానికి ఇష్టపడుతారు. దీనిని ఆసరాగా చేసుకుంటున్న వ్యాపారులు తమ ఇష్టానుసారంగా తమకు అనుకూల మైన రేట్లతో స్టిక్కర్లను ముద్రించి అధిక ధరలకు అమ్ముతున్నారు. ఈ దందా కేవలం షాపింగ్ మాల్స్‌లోనే కాకుండా పెద్దపెద్ద సినీమాల్స్, క్లాత్,డ్రెస్ షోరూంలలోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

**థియేటర్లలో..**

నగరంలోని కొత్తపేట ప్రాంతానికి చెందిన రమాశంకర్ థియేటర్‌లో తనకు జరిగిన అన్యాయాన్ని ప్రభాతవార్త ప్రతినిధికి వివరిస్తూ.. బుధ వారం కుటుంబంతో కలిసి దిల్‌షుఖ్‌నగర్‌లోని ఓ థియేటర్ కు సినిమాకు వెళ్ళాను. విరామ సమయంలో కూల్‌డ్రింక్స్ కొనుగోలు చేద్దామని క్యాంటిన్‌కు వెళ్ళాను బోర్డ్‌పై అక్కడ ఒక్కో కూల్‌డ్రింక్ ధర రూ.30 అని ఉంది. రెండు కొనడానికి కౌంటర్‌లో ఉన్న బాయ్‌కి రూ.60 ఇచ్చాను. అతను ఇంకా రూ.20 చెల్లించాలని అడిగాడు. అప్పుడు నేను స్పందిస్తూ బోర్డ్‌పై ఉన్నరేటునే చెల్లిస్తానని కచ్చితంగా చెప్పాను. దీంతో అతను స్పందిస్తూ జీఎస్టీ అమలులోకి వచ్చాక రేట్లు పెరిగాయి.. మీఇష్టం ఉంటే తీసుకోండి లేకపోతే లేదు అంటూ దుర్భాషలాడాడని రమాశంకర్ వాపోయాడు. చేసేదేమిలేక అతను అడిగినంత ఇచ్చి కొనుగోలు చేసినట్లు తెలిపాడు.

**వస్త్ర వ్యాపారంలోనూ..**

వస్త్రాలపై జీఎస్టీ ఉండటంతో ఇతర ప్రాంతాల నుండి బిల్లులు లేకుండా సరుకు దిగుమతి చేసుకొని ఎమ్మార్పీపై అధనంగా భారం మోపుతున్నారు. జీఎస్టీ ప్రారంభైన రెండు మూడు నెలల వరకు పన్ను రిటర్న్ దాఖలుపై దృష్టి పెట్టిన వ్యాపారులు ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపడంతో జీరో వ్యాపారం పైనే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది. జీఎస్టీతో ధర పెరిగిందని బిల్లులు కావాలంటే మరి కొంత చెల్లించాల్సి ఉంటుదనే కారణంతో వినియోగదారులకు ఎలాంటి బిల్లు చెల్లించకుండానే క్రయ విక్రయాలు చేస్తున్నారు. జీఎస్టీ పేరుతో వచ్చే సొమ్ము నేరుగా వ్యాపారి జేబుల్లోకి వెళుతుండగా ఇటు ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుండటంతో పాటు సామాన్యుడిపై ధర భారం అధికమవుతోంది.

## కూకట్‌పల్లిలో డిజిటల్ ఎసెట్స్ కరెన్సీ పేరుతో భారీమోసం

### కంపెనీ ముందు బాధితుల ధర్నా




ఆఫీస్ బోర్డు

కెపిహెచ్‌బికాలనీ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మంజీరా ట్రినిటీ మాల్లో డిటిటల్ ఎసెట్స్ కరెన్సీ పేరుతో కార్యాలయం ఏర్పాటు చేసిన నిర్వాహకులు బాధితుల నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి కాల యాపన చేయడంతో బాధితులు కార్యాలయం ముందు బుధ వారం ఆందోళన చేశారు. లక్ష రూపాయలు ఇన్వెస్ట్ చేస్తే 90 రోజుల్లో రెండు లక్షలు ఇస్తామంటూ ఆశ చూపి కంపెనీ సమాధానం ఇవ్వకపోవడంతో తమకు డబ్బులు ఇంకా అందడంలేదని ఆఫీస్ ముందు బాధితులు ధర్నా నిర్వహించారు. వివరాల్లోకి వెళితే.. కెపిహెచ్‌బి కాలనీ సమీపంలోని మంజీరా ట్రినిటీ మాల్ 11వ ఫ్లోర్ ఎక్స్ సిఎస్‌పిఎల్ కంపెనీ స్థాపించిన నిర్వహకులు ఒకటికి 90 రోజుల్లో రెట్టింపు డబ్బులు ఇస్తామని పలువురి వద్ద నుండి కోట్ల రూపాయలు దండుకున్నారు. 90 రోజుల్లో మీరు పెట్టిన ఇన్వెస్ట్‌మెంట్‌కి 2 రెట్లు ఎక్కువ ఇస్తామని ఆశ చూపడంతో పలువురు అప్పు చేసి, లోన్ తీసుకుని, క్రెడిట్ కార్డ్ ద్వారా డబ్బులు ఇన్వెస్ట్ చేశారు. రోజులు గడుస్తున్న కొద్ది కంపెనీ నిర్వాహకుల నుండి ఎలాంటి సమాధానం రాకపోవడంతో బాధితులకు అనుమానం వచ్చి కార్యాలయానికి వెళ్ళి ప్రశ్నించగా ఎలాంటి సమాధానం అందకపోవడంతో బాధితులు ఆందోళనకు గురయ్యారు. ఈ మేరకు బాధితులంతా గురువారం కార్యాలయం ఆవరణలో ధర్నా నిర్వహించిన అనంతరం కూకట్‌పల్లి ఏసీపీ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేశారు. కాగా గత మూడు నెలల క్రితమే కొంతమంది బాధితుల ఫిర్యాదు మేరకు ఎక్స్‌సిఎస్‌పిఎల్ కంపెనీ నిర్వాహకులపై కేసు నమోదు చేసి చార్జ్‌సీటు సైతం దాఖలు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు కెపిహెచ్‌బి పోలీసలు తెలిపారు.

## బస్సులు దగ్ధమైన కేసును ఛేదించిన పోలీసులు



వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ చంద్రశేఖర్

మూసాపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : గత అదివారం ఆర్ధరాత్రి జరిగిన మూడు బస్సులు దగ్ధమైన కేసును కూకట్‌పల్లి పోలీసులు చాకచక్యంగా చేదించి, నిందితుడిని బుధవారం అరెస్టు చేశారు. బస్సులకు నిప్పుబెట్టి తగలబెట్టింది బస్సు డ్రైవరే అని సీసీ పుటేజ్ ఆధారంగా గుర్తించారు. ఇన్స్‌పెక్టర్ టి.నర్సింగ్‌రావు, ఎస్సై కె.రామకృష్ణలతో కలిసి కూకట్‌పల్లి ఏసీపీ చంద్రశేఖర్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గత ఆదివారం ఐడిఎల్ లేక్ సమీపంలో భారతి ట్రావెల్స్ గ్యారేజ్‌లో మూడు బస్సులు దగ్ధమైన కేసులో బస్సు డ్రైవర్ వీరబాబు అసలు నిందితుడని గుర్తించి అతడిని సొంత ఊరు క్రిష్ణా జిల్లాలోని లక్ష్మీపురం గ్రామంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



నిందితుడు వీరబాబు

విచారణలో తనను బస్సు ట్రావెల్స్ యజమాని కృష్ణారెడ్డి అతని అన్న కొడుకు యస్వంత్‌రెడ్డి డ్యూటీకి రాలేదని వాతలు తేలేటట్లు కొట్టారని, ఈ అవమానంతో పెట్రోల్ తెచ్చి బస్సులను తగలబెట్టినట్లు డ్రైవర్ నేరాన్ని అంగీకరించినట్లు ఏసీపీ వెల్లడించారు. చట్టవిరుద్ధంగా బస్సు డ్రైవర్ వీరబాబును చితకబాదిన విషయంలో కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## రాంబాగ్‌లో ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు



విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ యువ సమితి ప్రతినిధులు

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : అత్తాపూర్ రాంబాగ్‌లోని రాంబాగ్ మైదానంలో ఈ నెల 19వ తేదీన శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ యువ సమితి ఆధ్వర్యంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహా రాజ్ జయంతి ఉత్సవాలను (2023) నిర్వహించనున్నామని నిర్వాహకులు తెలిపారు. రాంబాగ్‌లో జరగనున్న శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలలో పాల్గొనాలని కోరుతూ బుధవారం సమితి ప్రతినిధులులు రాష్ట్ర విద్యాశాఖమంత్రి పి.సబితా ఇంద్రారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రతి నిధులు దత్త, ఉమాకాంత్ పాటిల్, బాల సుబ్రమణ్యం కేశవ్, గోవింద్, సునీల్, నాగుందర్, రాజు, నర్సింగ్, మురళి, శ్యామ్, సుధాకర్, సతీష్, యోగేష్, దగ్డురావు యాదవ్ పాల్గొన్నారు. ఈ నెల 19వ తేదీన శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ శోభాయాత్రను నిర్వహించనున్నామని సమితి ప్రతినిధులు తెలిపారు.

## జిహెచ్ఎంసిలో బిజెపి ఫ్లోర్ లీడర్‌గా శంకర్‌యాదవ్

హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : జిహెచ్ఎంసి బిజెపి ఫ్లోర్ లీడర్‌గా బేగంబజార్ కార్పోరేటర్ శంకర్ యాదవ్ నియామకం అయ్యారు. ఈ సారి బిజెపి నాయకత్వం బిసి వర్గానికి చెందిన శంకర్‌యాదవ్‌కు అవకాశం ఇచ్చింది. ఆయనతో పాటు ముగ్గురు డిప్యూటీ లీడర్లు, నలుగు సెక్రటరీలు, ఇద్దరు విప్‌లు, ముగ్గురు అధికార ప్రతినిదులు, ఆఫీస్ సెక్రటరీ, కోశాధికారులను కూడా నియమించింది. గత యేడాది జరిగిన జిహెచ్ఎంసి ఎన్నికలలో 47 డివిజన్లు గెలుచుకున్న బిజెపి రెండు సంవత్సరాలుగా ఫ్లోర్ లీడర్ లేకుండా నెట్టుకొచ్చారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ ఈ నియామకానికి సంబంధించి జాబితాను విడుదల చేశారు.

## దివంగత సినీ వేల్పులకు ఘన నివాళులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: తెలుగు సినీ వేల్పులకు ఘనంగా నివాళులు అర్పించే కార్యక్రమం ఫాస్ ఫిలిం సొసైటీ, బే ఏరియా తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ప్రైడ్ ఆఫ్ ది పబ్లిక్ కె.విశ్వనాథ్, ప్రజానటి జమున, అపరమీరా వాణీజయరామ్, అమర గాయకులఉ ఘంటసాల వర్ధంతి కార్యక్రమం జరిగినట్లు సొసైటీ అధినేత కె.ధర్మారావు తెలిపారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు కొత్త రూట్లలో పుష్పక్ బస్సులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు సికింద్రాబాద్ నుంచి మరో కొత్త రూట్‌లో పుష్పక్ ఏసీ బస్సులను నడుపుతున్నామని సికింద్రాబాద్ ఆర్టీసి రీజినల్ మేనేజర్ సి.హెచ్.వెంకన్న తెలిపారు. బుధవారం జెబిఎస్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రూట్ నెం -ఏప సికింద్రాబాద్, రాణిగంజ్, సెక్రెటరీయట్, నాంపల్లి, అఫ్జల్‌గంజ్, జూపార్కు మీధుగా శంషాబాద్‌కు ప్రతి గంటకు 24 గంటల పాటు బస్ సర్వీస్‌లను నడుపుతున్నామన్నారు. అదే విధంగా హెచ్‌సియు డిపోకు చెందిన సికింద్రాబాద్ నుంచి బోయిన్‌పల్లి కూకట్‌పల్లి, మియాపూర్, లింగంపల్లి, నల్లగండ్ల, తెల్లాపూర్ మీదుగా కొంట్లూర్‌కు కొత్త రూట్‌లో ప్రతి 40 నిమిషాలకు ఒక బస్సును అపరేట్ చేస్తున్నామన్నారు.

## కీసరగుట్టకు ప్రత్యేక బస్సులు : డిఎం రాంమోహాన్

అడ్డగుట్ట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు 3 రోజుల పాటు కీసర గుట్టకు ప్రత్యేక బసు్సలు ఏర్పాటు చేస్తున్నట్లు కంటోన్మెంట్ డిపో మేనేజర్ ఎల్.రాంమోహన్ తెలిపారు. బుధవారం సికింద్రాబాద్ జె.బి.ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ స్టేషన్ నుంచి కీసర గుట్ట ఆలయం వరకు ఒక్కొక్కరికి రూ.60 చొప్పున టికెట్ ధర ఉంటుందన్నారు. మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు, ప్రయాణికులకు శివుడిని దర్శించుకునేందుకు మూడు రోజుల పాటు నిరంతరంగా ప్రతి 15 నిమిషాలకు ఒక బస్‌ను నడుపుతామన్నారు.

## 16,17తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా మహిళా చెస్‌టోర్నమెంట్

### పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్, శాట్స్ ఛైర్మన్ ఆంజనేయగౌడ్




పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఛైర్మన్ ఆంజనేయగౌడ్ తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త: సిఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా రాష్ట్రలో వివిధ క్రీడా కార్యక్రమాలను నిర్వహించాలని ముందుకు వస్తున్న క్రీడాసంస్థలను అభినందిస్తున్నట్లు రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాట్స్) ఆధ్వర్యంలో కెసిఆర్ ఛాంపియన్ షిప్ 2023 తెలంగాణ రాష్ట్రమహిళా చెస్ ఛాంపియన్ షిప్ పోస్టర్‌ను శాట్స్ ఛైర్మన్ ఆంజనేయగౌడ్‌తో కలిసి బేగంపేట్‌లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ శాట్స్ ఆధ్వర్యంలో 16న రాష్ట్ర వ్యాప్తంగా ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్లు, పోలీస్ సూపరింటెండెంట్లు, ముగింపు ఉత్సవాలకు స్థానిక శాసనసభ్యులు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు హాజరవుతారని తెలిపారు. జిల్లా స్థాయిలో మొదటి నాలుగు స్థానాలు సాధించిన క్రీడాకారులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి 17న ఎల్బీస్టేడియంలో రాష్ట్రస్థాయిలో టోర్నమెంట్ నిర్వస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఈకార్యక్రమంలో పదివేమంది క్రీడాకారిణిలు, 40వేలమంది స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు భాగస్వామ్యం అవుతున్నట్లు తెలిపారు.

## త్రిపురలో వామపక్షాలపై బిజెపి హింసాదాడులను అరికట్టాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం




ప్రసంగిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: త్రిపురలో వామపక్షాలపై బిజెపి హింసాదాడులను అరికట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. బుధవారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సిపిఎం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో త్రిపురలో వామపక్షాలపై బిజెపి దాడులను అరికట్టాలని, స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు జరపాలని కోరుతూ సభ జరిగింది. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ త్రిపురలో అధికారంలో ఉన్నామనే అహంకారంతో బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామిక పద్దతులు పెరిగాయని, ప్రతిపక్షాలను లేకుండా చేయాలనే ఆలోచన మానుకోవాలని, బిజెపిని అడ్డుకునే శక్తులు లేకుండా చేయాలనే ఆలోచన బిజెపి చేస్తోందని, ఎమర్జెన్సీ విధించిన ఇందిరాగాంధీకి పట్టినగతే బిజెపి చీకటి పరిపాలనకు పడుతుందని హెచ్చరించారు. ఆదాని ఆర్థిక అవకతవకలపై హిండెన్‌బర్గ్ వెల్లడించిన అంశాలను బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు అదానిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆదాని మోదీలా బందాన్ని బహిర్గతం చేస్తుందన్నారు. ప్రభుత్వరంగ సంస్థల నుంచి ఎల్ఐసి, ఎస్‌బిఐ వేలకోట్ల రూపాయల రుణాలు కృత్రిమమైన లాభాలను చూపించే అటువంటి ప్రయత్నం ఆదాని సంస్థలు అని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నేత డీజీ.నరసింహారావు, ఎం.శ్రీనివాసరావు, దశరథ్ పాల్గొన్నారు.

# ఇక్కడ పోలీసు స్టేషన్ వద్దు

**రైతుల విశ్రాంతి భవనంలో పిఎస్ ఏర్పాటుకు సిద్దమైన పోలీసులు**

**రోడ్డుపై ఆకుకూరలు పడేసి ధర్నాకు దిగిన రైతులు**

**గంటల తరబడి ట్రాఫిక్‌కు అంతరాయం**



రోడ్డుపై ఆకుకూరలు పడేసి ధర్నా చేస్తున్న రైతులు

మెహిదీపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : ఇక్కడ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయొద్దు..మా పొట్టలు కొట్టొద్దు..మా జీవనాదారం ఆకుకూరలు అమ్ముకోవడం అంటూ రైతులు ధర్నాకు దిగారు. గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్‌లో రైతుల విశ్రాంతి కోసం ఏర్పాటు చేసిన భవనంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రైతులు బుధవారం రోడ్డుపై ఆకుకూరలు పడేసి ధర్నాకు దిగారు. మంగళవారం సాయంత్రం నుంచి భవనంలో పిఎస్ ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు జరుగుతుండడంతో ఉదయమే ఆకుకూరలు అమ్ముకోవడానికి మార్కెట్‌కు వచ్చిన రైతులు ఏర్పాట్లను చూసి ఖంగుతిన్నారు. ఒక్కసారిగా ఆగ్రహానికి గురైన రైతులు రోడ్డుపై ఆకుకూరలు పడేసి ధర్నా చేశారు. దీంతో గంటల తరబడి ట్రాఫిక్‌కు అతరాయం ఏర్పడింది. రైతుల విశ్రాంతి భవనంతో పాటు భవనం ముందున్నటువంటి స్థలాన్ని పోలీసులు తీసుకుంటుండడంతో రైతులకు ఇబ్బందులు కలుగుతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే మార్కెట్‌లో స్థలం సరిపోక పోవడంతో ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. చేవేళ్ళ, మోయినాబాద్, అజీజ్‌నగర్, వికారాబాద్, మోమిన్‌పేట్, శంకర్‌పల్లి, షాబాద్, శంశాబాద్, వట్టిమామిడి గ్రామాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి రైతులు నిత్యం ఆకుకూరలు తీసుకొచ్చి మార్కెట్‌లో అమ్ముకోవడంతో పాటు మార్కెట్‌కు సుదూర ప్రాంతాల నుంచి కూరగాయలు తీసుకొచ్చే రైతులు రెండు, మూడు రోజుల పాటు ఉండాల్సి వస్తుండడంతో విశ్రాంతి భవనంలో విశ్రాంతి తీసుకుంటారని తెలిపారు. రైతుల విశ్రాంతి భవనంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటుతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే రైతులతో పాటు ఆకు కూరలు అమ్ముకునే రైతులకు ఇబ్బందులు కలుగుతాయన్నారు. మార్కెట్ వద్ద ధర్నా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్, గుడిమల్కాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బంగారి ప్రకాష్, టీఆర్ఎస్ నాయకులు శ్రీదర్‌సాగర్, కాంగ్రెస్ నాయకులు వేణుగౌడ్, బీజేపీ నాయకులు వి. భుజేందర్‌కుమార్‌లు అక్కడికి చేరుకొని రైతులకు మద్దతు తెలిపారు. దీంతో ఆసీఫ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్. శ్రీనివాస్, టప్పాచబుత్ర ఇన్‌స్పెక్టర్ సుంకరి శ్రీనివాస్‌రావులు అక్కడికి చేరుకొని మార్కెట్ అధికారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకుల సమక్షంలో రైతులతో చర్చలు జరిపారు. రైతుల విశ్రాంతి భవనంలో తాత్కాలికంగా మాత్రమే పిఎస్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవడంతో పాటు వారికి మార్కెట్‌లో మరొక చోట విశ్రాంతి సదుపాయం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు.

**మాకు ఎలాంటి ఆదేశాలు రాలేదు**

**ఎన్. అపర్ణ (గుడిమల్కాపూర్ మార్కెట్ సెక్రటరీ)**

గుడిమల్కాపూర్ మార్కెట్‌లోని రైతుల విశ్రాంతి భవనంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు విషయమై మార్కెట్ ఉన్నతాధికారుల నుంచి మాకు ఎలాంటి ఆదేశాలు అందలేదు. విషయం తెలుసుకున్న రైతులు ధర్నాకు దిగారు. ఉన్నతాధికారులు ఆదేశాలు వచ్చిన తరువాత నిర్ణయం తీసుకుంటాం.


## గంధంగూడ నుంచి శ్రీశైలంకు వెళ్లిన శివస్వాములు



గంధంగూడ నుంచి శ్రీశైలంకు ఇరుముడులతో బయలుదేరి వెళ్తున్న శివస్వాములు

నార్సింగి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : గండిపేట్ మండలంలోని గంధంగూడ నుంచి 20మంది శివ స్వాములు మహిమాన్విత శ్రీశైల క్షేత్రానికి బయలు దేరి వెళ్లారు. బుధవారం గంధంగూడలోని రాజీవ్ గృహ కల్ప ప్రాంతం శివ నామ స్మరణంతో మారుమ్రోగిపోయింది. ఓం నమః శివాయ అంటూ శివ స్వాములు, శివ భక్తులు చేసిన నినాదాలతో ఆ ప్రాంతం భక్తిపారవశ్యంలో తడిసిముద్దయ్యింది. గురుస్వామి రాములు నాయకత్వంలో 20.మంది శివమాల ధరించిన స్వాములంతా సాంప్రదాయ బద్దంగా ఇరుముడులు కట్టుకొని శివరాత్రికి శ్రీశైలంలో మల్లిఖార్జున స్వామిని దర్శించుకునేందుకు వెళ్లారు. కాలంతో సమానంగా పరుగులు తీస్తున్న నేటి కంప్యూటర్ యుగంలో సైతం యువతరం ఆధ్మాత్మికత వైపుకు ఆకర్శితులవడం, శివ మాలలు, అయ్యప్ప మాలలు వేసుకొని నియమ నిష్టలను పాటించడం ఆహ్వానించదగ్గ పరిణామమని స్థానిక వయోజనులు అభిప్రాయపడుతున్నారు. మనం ఎంత ఎత్తుకు ఎదిగినా కన్న తల్లిని, జన్మ భూమిని, మన సనాతన ధర్మాన్ని మరువకూడదని వయోజనులు సూచించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటే మనలోని ఆందోళన, ఆవేశం తగ్గిపోతాయని, మనలను ఉన్నతమైన మార్గంలోకి తీసుకెళ్తాయని వృద్దులు పేర్కొన్నారు.

## మహదేవ్ మందిరంలో వైభవంగా మహా శివరాత్రి మహోత్సవాలు



మందిరంలోని స్పటిక శివలింగం

చార్మినార్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : పాతబస్తీలోని అన్ని శివాలయాలలో ఈ నెల 18వ తేదీన శ్రీ మహాశివరాత్రి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. మరో రెండు రోజులు మాత్రమే శివ రాత్రి పర్వదినం ఉండటంతో శివాలయాలను నిర్వాహకులు అందంగా తీర్చిదిద్దారు. చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరంలో మహా శివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర వ్రహించనున్నామని మందిరం కమిటి కన్వీనర్ అజయ్ కుమార్ అగర్వాల్ తెలిపారు. మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు 21 వేల రుద్రాక్షలను పంపిణీ చేయనున్నామని ఆయన తెలియజేశారు. చార్మినార్ సమీపంలో ఉన్న శ్రీ మహదేవ్ మందిరం చాలా పురాతనమైనది. చార్‌క మాన్ షరాఫీ అసోసియేన్ ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది మందిరంలో శివరాత్రి మహోత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతాయి. శివరాత్రి రోజున తెల్లవారు జామున రుద్రాభిషేకం, మహా హారతి, రాత్రి 8.30 గంటలకు భజన సంధ్య కార్యక్రమాలు జరుగుతాయని కన్వీనర్ అజయ్ కుమార్ అగర్వాల్ వెల్లడించారు. కాగా శివరాత్రి సందర్భంగా పాతనగరంలోని ఛత్రినాక శివగంగానగర్‌లోని శ్రీ లక్ష్మణేశ్వర స్వామిదేవాలయం, చార్‌కమాన్ శివాలయం, ఎంతో పురాతనమైన కిషన్‌బాగ్ కాశీ బుగ్గ శివాలయం, హుస్సేనీఆలం శివ మందిరం, పురానాపూల్ శివాలయం, చేలాపుర శివ మందిరం, స్వామినాధ దేవాలయం, దూద్‌బౌలి శ్రీ సిద్ది బుద్ది గణపతి దేవాలయంతో పాటు దేవాలయాలలో ఎంతో వైభవంగా శ్రీ మహారాత్రి మహోత్సవాలు జరగనున్నాయి. పలు దేవాలయాలలో భజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. మహా శివరాత్రి సందర్భంగా దక్షిణ మండలం పోలీసులు పాతబస్తీలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

## ఉమామహేశ్వర ఆలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**అర్ధచంద్రాకార నామములతో వెలసిన ఉమామహేశ్వరుడు**



పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: ఈ ఆలయంలో స్వామివారు అర్ధచంద్రాకార నామాలతో వెలిశాడని, ఆ నామాలు అభిషేక సమయంలో మాత్రమే దర్శనమిస్తాయని, కాబట్టి ఇక్కడ వెలసిన శివలింగం విశేషమైనదని, మనస్ఫూర్తిగా కోర్కెలు కోరేవారిని అనుగ్రహిస్తాడని ప్రజల నమ్మకం. ఈ ఆలయంలో నిర్వహిస్తున్న శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో వృద్ధులకు, చిన్నపిల్లలు, వికలాంగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారికి ఉచిత పాస్ ఇవ్వబడుతుందని, వీరందరికి ప్రత్యేక దర్శనం ఉంటుంది. శివరాత్రి సందర్భంగా ఉపవాస, జాగరణ చేసే భక్తులకు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేశామని, అర్ధరాత్రి 12గంటల సమయంలో లింగోద్భవ మహపూజ కార్యక్రమం ఉంటుంది. మరుసటి రోజు 19వ తేదీన ఉపవాసం విడిచినవారికి, భక్తులకు మధ్యాహ్నం 12గంటల నుంచి మహ అన్నదాన ప్రసాద కార్యక్రమం ఉంటుందని ఆలయ ధర్మకర్త తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న శివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కరుణా కటాక్షాలకు పాత్రులు కావాలని ఆలయ ధర్మకర్త ముద్దా పురం మదన్‌గౌడ్ తెలిపారు. ఈనెల 18న శివరాత్రి సందర్భంగా శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో వారం రోజుల పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు విశేషపూజలు నిర్వహిస్తున్నామని, ఉదయం 3గంటల నుంచే స్వామివారికి అభిషేకాలు ప్రారంభిస్తామని కావున భక్తులందరు అభిషేక కార్యక్రమంలో పాలుపంచుకోవాలన్నారు.

## కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


ఆయుష్మాన్ భారత్ కార్డుల కోసం ఆన్‌లైన్ చేస్తున్న సిబ్బంది

మెహిదీపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : అర్హులైన ప్రతి ఒక్కరు కేంద్రప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు దేవర శ్రీనివాస్ కోరారు. మెహిదీపట్నం బోజగుట్ట శివాజీనగర్‌లో బుధవారం బీజేపీ నాయకులు దేవర వంశీ అధ్వర్యంలో ఆయుష్మాన్ యోజన కార్డుల ఆన్‌లైన్ ప్రక్రియ సెంటర్‌ను ఏర్పాటు చేసి లబ్ధిదారుల పేర్లను నమోదు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవర శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. కేంద్రప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు కేంద్రప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాలస్వామి, ప్రసాద్, బాలకృష్ణ, ఫకీరా, వెంకటేష్, అశ్విన్ మోదీ బస్తీ వాసులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించటంలో ప్రభుత్వాలు విఫలం


సమస్యలపై స్థానికులతో చర్చిస్తున్న అనిల్‌కుమార్ యాదవ్

ధర్నాచౌక్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: ప్రజల సమస్యలు పరిష్కరించటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్ కుమార్ యాదవ్ ఆరోపించారు. బుధవారం హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా ఆయన కవాడిగూడ డివిజన్ లోని పలు ప్రాంతాలలో పర్యటించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చెత్త డంపింగ్ చేయటం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న పిల్లలు ఉండే అంగన్వాడి కేంద్ర నిర్వహణ పట్ల తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, అంగన్వాడి కేంద్రం వద్ద చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని, పేద, బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉండే అంగన్వాడి పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు వి.డి.కృష్ణ, లక్ష్మణ్, పాశం అనిల్ కుమార్, శ్రీరాములు యాదగిరి, బాబూరావు, సాయిబాబా, రాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఎంఎన్‌రెడ్డి నగర్ ఫేజ్-1 అసోసియేషన్ సభ్యులు



పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి లోని ఎంఎన్‌రెడ్డి నగర్ ఫేజ్-1 వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అసోసియేషన్ సభ్యులు ఐకమత్యంగా ఉంటూ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని, కాలనీలో ఎలాంటి సమస్యలు ఎదురైన తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సంపత్‌గౌడ్, రవీందర్, భిక్షపతి, విజయ్, బాపిరెడ్డి, రామ్మోహన్, శివకృష్ణ, శ్రీనివాస్, చంద్రశేఖర్, సత్యరామ్, రమేష్, వీరాచారి, మునీశ్వర్, రమేష్, రామాంజనేయులు పాల్గొన్నారు.

## కేసిఆర్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి : రామక్రిష్ణ


5వ వార్డు కాకగూడలో ప్రజాసమస్యలు తెలుసుకుంటున్న బోర్డు సభ్యుడు రామక్రిష్ణ తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: తెలంగాణలో కేసిఆర్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పే రోజులు ఆసన్నమైయ్యాయని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. బుధవారం 5వ వార్డు కాకగూడలో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కంటోన్మెంట్‌లో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. అందుకు ఆయన స్పందిస్తూ కంటోన్మెంట్ బోర్డు కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉన్నందు వల్ల కంటోన్మెంట్‌పై సిఎం కేసిఆర్ సవతి ప్రేమ చూపుతున్నారని, కంటోన్మెంట్ ప్రజలకు సరిపడే విధంగా మంచి నీరును సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుతవ ం విఫలమైందన్నారు. కంటోన్మెంట్‌కు 90 లక్షల గ్యాన్లల నీరు సరఫరా చేయాల్సిఉండగా కేవలం రూ.50 లక్షల గ్యానన్లు మాత్రమే వస్తున్నాయన్నారు. అందు వల్ల కంటోనె్మంట్ ప్రజలకు సరిపడు నీరు అందడం లేదని ఆరోపించారు. ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు సత్య నారాయణ, రవి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు న్యాయం జరిగింది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే

చిక్కడపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: బీసీలకు అన్నివిధాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమైందని బిఆర్‌టియు రాష్ట్రఅధ్యక్షుడు జి.రాం బాబుయాదవ్ అన్నారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికైన బండ ప్రకాశ్‌ను మంగళవారం బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాం బాబుయాదవ్, ప్రధాన కార్యదర్శి నారాయణలు నూతనంగా డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికైన బండప్రకాశ్‌ను అభినందించారు.

## అనారోగ్యంతో కూన మాతృమూర్తి మృతి

బేగంపేట ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : బీఆర్ఎస్ నాయకులు, కూన వెంకటేష్ గౌడ్ మాతృమూర్తి కూన అంజమ్మ (85) బుధవారం మృతి చెందారు. ఆమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లోనే చికిత్స పొందుతున్నారు. బుధవారం ఉదయం ఆమె మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మృతదేహాన్ని గాజుల రామారం లోని స్వగృహానికి తరలించారు. అక్కడ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు ఆమె పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. తల్లి మరణంతో కూన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. విషయం తెలిసిన కూన అభిమానులు, స్నేహితులు ఆయన్ను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

## విద్యార్థులు ట్రాఫిక్‌పై అవగాహన కలిగి ఉండాలి

**బేగంపేట టీటీఐ ఏసీపీ శంకర్‌రాజు**


బేగంపేట పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పిస్తున్న బేగంపేట టీటీఐ ఏసీపీ శంకర్‌రాజు

బేగంపేట ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : విద్యార్థులు ట్రాఫిక్ పై అవగాహన కల్గి ఉండటంతో పాటు వారి తల్లి దండ్రులను సైతం చైతన్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిసిట్యూట్ ఏసీపీ శంకర్‌రాజు అన్నారు. బుధవారం బేగంపేట ప్రభుత్వ పాఠశాలలో ఏసీపీ విద్యార్థినీ విద్యార్థులకు ట్రాఫిక్ ట్రయినింగ్‌పై అవగాహన కల్పించారు. ఏ సిగ్నల్ ఉన్న సమయంలో ఎలా వ్యవహరించాలి. వాహనాలు నడుపుతున్న సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఇక పాఠశాల బస్సుల్లో ప్రయాణించే సమయంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఏసీపీ శంకర్‌రాజు వారికి వివరించి అవగాహన కల్పించారు. అలాగే సైబర్ నేరాలు జరుగుతున్న తీరును కూడా వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమన్ రాథోడ్, ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిసిట్యూట్ సిబ్బంది వీరమ్మ, పద్మావతి, ఎన్.వెంకటప్రసాద్, నరసింహులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: నిజాంపేట్ కార్పొరేషన్ 11కేవీ వికాస్, వోల్వో ఫీడర్ల పరిధిలోని ప్రాంతాలలో గురువారం విద్యుత్ ఉండదని విద్యుత్ ఏఈ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు వికాస్ సబ్‌స్టేషన్ ప్రాంతం, కృష్ణజహిల్స్ లలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. అదే విధంగా వోల్వో ఫీడర్ పరిధిలోని జీవికా అపార్ట్‌మెంట్, కోకకోలా చౌరస్తా నుంచి వోల్వో సర్వీస్ రోడ్డు వరకు మధ్యాహ్నం 1గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ ఉండదు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ అధికారులు కోరుతున్నారు.

## 16 -18 వరకు రుద్రాక్ష వాయు శివలింగం దివ్యదర్శనం


వివరాలు వెల్లడిస్తున్న చిక్కడపల్లి బ్రహ్మకుమారీస్ సంస్థబ్రహ్మకుమారీ రాజయోగిని జయశ్రీ

చిక్కడపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: చిక్కడపల్లి బ్రహ్మ కుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో మహాశివ రాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని 15 అడుగుల రుద్రాక్ష శివలింగం దివ్యదర్శనం ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సంస్థ ఇంచార్జ్ బ్రహ్మ కుమారీ రాజయోగిని జయశ్రీ తెలిపారు. చిక్కడపల్లిలోని సంస్థ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అశోక్‌నగర్‌లోని అశోక్‌నగర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన ప్రాంగణంలో ఫిబ్రవరి 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు రుద్రాక్ష శివలింగం దివ్య దర్శనం ఉంటుందన్నారు. ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు దివ్యదర్శనం చేసుకోవచ్చని తెలిపారు. 16న ప్రముఖులచే ఈ దివ్య దర్శనం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. 17న మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఆరున్నర గంటల వరకు భక్తిగీతాలు, వంటల పోటీలుంటాయన్నారు. 18న సాయంత్రం ఆరు గంటలకు భక్తులఉ దీప ప్రజ్వలన చేసే సదవకాశం, విజేతలకు బహుమతులు అందించడం జరుగుతుందని, సాం స్కృతిక కార్యక్రమాలు, జాగరణ, మహాశివరాత్రి ఆధ్యాత్మిక రహస్యం, రాత్రి 8 గంట లకు భక్తిగీతాలాపన ఉంటుందన్నారు. అదే విధంగా 19వ తేదీ నుంచి 21వ తేదీ వరక ఉదయం, సాయంత్రం ఉచితంగా టెన్షన్ ఫ్రీ మెడిటేషనన్ క్యాంప్ ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పి.విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## నాచారం నూతన ఇన్స్‌పెక్టర్‌గా పదవీభాధ్యతలు చేపట్టిన ఎ.నందీశ్వర్‌రెడ్డి


బదిలీపై వెళ్లుతున్న ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న శ్రీరాం సత్యనారాయణ

నాచారం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: నాచారం పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్‌పెక్టర్‌గా ఎ.నందీశ్వర్‌రెడ్డి బుధవారం పదవీ భాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేసిన కిరణ్‌కుమార్ సైబర్ క్రైం పిఎస్ ఇన్స్‌పెక్టర్‌గా బదిలీపై వెళ్లారు. నందీశ్వర్‌రెడ్డి 2002 బ్యాచ్‌కె చెందిన వారు. మెదక్ జిల్లా లో పనిచేశారు. అంబర్‌పేట్‌లోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో, ఎల్‌బినగర్ లోని సైబర్ క్రైం ఇన్స్‌పెక్టర్‌గా పనిచేశారు. ఈ సందర్భంగా ఇక్కడ పనిచేసిన ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్ నూతన ఇన్స్‌పెక్టర్‌కు పుష్ప గుచ్చాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు శ్రీరాం సత్య నారాయణ ఇద్దరి ఇన్స్‌పెక్టర్లను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నందీశ్వర్ మాట్లాడుతూ సిబ్బంది, ప్రజల భాగస్వామ్యంతో నేరాల అదుపునకు, శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు.

## గోదావరి ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో పునరుద్దరణ పనులు


ట్రాక్ పునరుద్దరణ పనులను పర్యవేక్షిస్తున్న దక్షిణ మధ్యరైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్ ఇతర అధికారులు

తార్నాక, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: బీబీనగర్.. ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ల మధ్య బుధవారం జరిగిన గోదావరి ఎక్స్‌ప్రెస్ ట్రైన్ పట్టాలు తప్పిన ఘటనలో అధికారులు ట్రాక్ పునరుద్దరణ పనులను వేగంగా చేపట్టారు. ట్రైన్‌లో ఎస్4 నుంచి ఎస్ 1 వరకు మొత్తం 4స్పీపర్ క్లాస్ గోగీలు, మరో జనరల్ బోగి, ఒక లగేజీ కమ్ బ్రేక్ వ్యాన్ పట్టాలు తప్పాయని అధికారులు ప్రకటించారు. మిగిలిన 16 బోగీలకు ఏమాత్రం నష్టం కలుగలేదు. ఈఘటనతో వెంటనే అప్రమత్తమైన రైల్వే సిబ్బంది వెంటనే పరిస్థితిని అధికారులకు అందజేయడం జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే సహాయ చర్యలతో పాటు పునరుద్దరణ పనులను చేపట్టడానికి వైద్య సిబ్బందితో సహా రైల్వే బృందం ఘటనా స్థలానికి చేరుకొని తగిన చర్యలను చేపట్టారు. రైల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులందరికి అత్యవసర వైద్యం, ఇతర అవసరాల కోసం రైల్వే, వైద్య సిబ్బంది సహాయం అందజేశారు. అనంతరం రైల్వే అధికారులు క్షణ్ణంగా తనిఖీ చేసిన తరువాత పట్టాలు తప్పిన కోచ్‌లల్లో దెబ్బతినని బోగీలలోకి ప్రయాణికులను పంపించారు. దెబ్బతిన్న బోగీలతో కూడిన ట్రైన్ ఘటనా స్థలం నుంచి ఉదయం 7.40గంటలకు బయలు దేరి 8.40కి సికింద్రాబాద్‌కు చేరుకుంది. సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసి 040 27786666 ఫోన్ నెంబర్ ద్వార వివరాలను అందించడం జరిగింది. స్టేషన్‌లో మెడికల్ కిట్‌లతో ఆదనంగా వైద్య బృందాలను ప్రయాణికులకు తదుపరి వైద్య సహాయం అందించడానికి సిద్దంగా ఉంచారు.

**పునరుద్దరణ పనులను పర్యవేక్షించిన జీఎం. అరుణ్‌కుమార్ జైన్**

ట్రైన్ పట్టాలు తప్పిన ఘటనను తెలుసుకున్న జీఎం అరుణ్ కుమార్ జైన్, సికింద్రాబాద్ డివిజన్ డీఆర్‌ఎం ఎ.కె గుప్తా ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకొని పున రుద్దరణ పనులను పర్యవేక్షించారు. బీబీనగర్...ఘట్‌కేసర్ విభాగంలో ఉన్న రెండు లైన్లలో మొదట సింగల్ లైన్ గుండా నిలిచిపోయిన రైళ్లను ఆయా గమ్యస్థానాలకు చేర్చించారు.

**ఎవరికి గాయాలు కాలేదు..** విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వెళ్లుతున్న గోదావరి ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో ఎవరికి గాయాలు కాలేదని జీఎం అరుణ్‌కుమార్ జైన్ వెల్లడించారు. కొంత మందిని ట్రైన్‌లో సికింద్రాబాద్‌కు పంపించామని, మరికొందరు ఇతర వాహనాల్లో తమ గమ్యస్థానాలకు వెళ్లారని జీఎం పేర్కొన్నారు. అత్యాధునిక కోచ్‌లు ఉండడం వల్లే పట్టాలు తప్పినా ఎవరికి గాయాలు కాలేదని జీఎం పేర్కొన్నారు.

**పలు రైళ్లు రద్దు..** పట్టాలు తప్పడం, ట్రాక్‌కు అంతరాయం ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా 9రైళ్లను రద్దు చేశారు. 19 రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు. అలాగే 7రైళ్ల సమయ మార్పు, 6రైళ్లను ఇతర మార్గం ద్వార దారి మళ్లించారు. రద్దు చేసిన రైళ్లలోని ప్రయాణికుల సౌకర్యం కోసం సికింద్రాబాద్, నల్గొండ స్టేషన్లలో ప్రత్యేక రీఫండ్ కౌంటర్లను ఏర్పాటు చేశారు. అదేవింగా సాధారణ రైళ్ల రాకపోకలు సాగించేం దుకు పున రుద్దరణ పనులను వేగవంతంగా చేస్తున్నారని దక్షిణ మధ్యరైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి సి.హెచ్.రాకేష్ పేర్కొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలి


3వ వార్డులో సేవాలాల్ జయంతి వేడుకల్లో పూజలు చేస్తున్న శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలని కంటోన్మెంట్‌కు చెందిన ప్రముఖ నాయకుడు ఎన్.శ్రీగణేష్ తెలిపారు. సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని బుధవారం 3వ వార్డు మట్‌పోర్ట్‌లో లంబాడీలు నిర్వహించిన సేవాలాల్ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించి సేవాలాల్‌కు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లంబాడీ నాయకులు బాలునాయక్, తిరుపతి నాయక్, గిరినాయక్, రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాలమహానాడు రాష్ట్రస్థాయి కార్యకర్తల సమావేశం


సభలో అభివాదం చేస్తున్న జాజులశ్రీనివాస్‌గౌడ్, జి.చెన్నయ్య

రవీంద్రభారతి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : మాలమహానాడు ఆధ్వర్యంలో రానున్న ఏప్రిల్/మే నెలల్లో మాలలశంఖారావం పేరిట రాష్ట్రస్థాయి సదస్సుకు కసరత్తుగా రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు రాష్ట్రస్థాయి కార్యకర్తల సమావేశం మాలమహానాడు జాతీయాధ్యక్షుడు జి.చెన్నయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాజుల శ్రీనివాస్‌గౌడ్ డా. బి.ఆర్ అంబేద్కర్ విశ్వ వ్యాప్తంగా మేధావిగా గుర్తింపబడిన ప్రపంచజ్ఞాని అని కొనియాడారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ జాతీయస్థాయిలో చారిత్రాత్మకంగా ప్రపంచస్థాయి గుర్తింపు పొందుతూ నూతనంగా నిర్మించిన పార్లమెంటు భవనానికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరుపెట్టాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్‌ను కులం, వర్గం కోణంలో చూడకూడదని, పార్టీలు, పట్టింపులు, బేషజాలకు పోకుండా మహనీయుడుగా గౌరవించాలన్నారు. ఇక రోజురోజుకూ సర్వతోముఖాభివృద్ధి చెందుతున్న ప్రైవేట్‌రంగంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ రిజర్వేషన్లు పెట్టకపోతే దేశంలో అధిక జనాభావున్న ప్రజలకు సామాజిక న్యాయం జరుగదన్నారు. అంతేకాక జనాభా దామాషా ప్రకారం మేమెంతో మాకంత రీతిలో రిజర్వేషన్లు తక్షణ మే పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే 45వేల కోట్ల కేంద్ర బడ్జెట్‌లో ఈ వర్గాలకు పూర్తి అన్యాయం జరిగిందని, శాశ్వత అభివృద్ధి అసాధ్యమని ధ్వజమెత్తారు. రాష్ట్రం విషయంలో బహుజనులు అధికంగా ఏకైకరాష్ట్రం తెలంగాణ అని సిఎం కెసిఆర్ చెప్పారని, వారికి బడ్జెట్, మంత్రివర్గం, రాజకీయరంగం, నామినేటెడ్ పోస్టులు, లాభసాటి వ్యాపారాల్లో కూడా అన్యాయం జరుగుతుం దని, న్యాయం జరగాలంటే బహుజనులంతా ఐక్యంగా పార్టీలకు, జండాలను అతీతంగా ఉద్యమించాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. జి.చెన్నయ్య అధ్యక్షోపన్యాసంలో ఎస్సీ వర్గీకరణకు వత్తాసు పలుకుతున్న రాజకీయపార్టీలకు రానున్న ఎన్నికల్లో పరాజయం తప్పదని, ఓటుబ్యాంకుతోనే బుద్ధిచెబుతారని, వచ్చే ఏప్రిల్/మే నెలల్లో హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి మాలలశంఖారావం పేరిటన బహిరంగసభను నిర్వహించబోతున్నామని, మండల, జిల్లా, రెవిన్యూ డివిజన్‌స్థాయి, జిల్లాస్థాయి కమిటీలను చైతన్యం చేస్తున్నామని పేర్కొంటూ ప్రవేశపెట్టిన తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సమావేశంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న, రాష్ట్రాధ్యక్షుడు జంగా శ్రీనివాస్, ప్రముఖ నాయకులు మన్నె శ్రీధర్‌రావు, ఆనందరావు, బి.శ్రీనివాసులు, డా. వెంకటేశ్వర్లు, మహిళా రాష్ట్ర కార్యదర్శి చప్పిడి సావిత్రి తదితరులతోపాటు అన్నిజిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్యకార్యకర్తలు అత్యధికసంఖ్యలో పాల్గొన్నారు.


బంజారాహిల్స్‌లో జరిగిన ఓ ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

## జిహెచ్ఎంసి బిజెపి విప్‌గా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ విప్‌గా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. రెండు సార్లు తోకల శ్రీనివాస్ రెడ్డి రాజేంద్రనగర్ నియోజవర్గం పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. కాగా తోకల శ్రీనివాస్‌రెడ్డికి జిహెచ్ఎంసి భాజాపా విప్ పదవి రావటం పట్ల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నగర ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. తనను జిహెచ్ఎంసి భాజాపా విప్‌గా నియమించినందుకు తోకల శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

## రుద్రాక్ష శివలింగ దర్శనం పోస్టర్ ఆవిష్కరణ

చిక్కడపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మకుమారీస్ అంతర్జాతీయ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ హాజరయ్యారు. పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం కార్యక్రమానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. గురువారం నుంచి 18వ తేదీ వరకు రుద్రాక్ష శివలింగ దర్శనం అశోక్‌నగర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవరణలో కార్యక్రమం ఉంటుంది. 16న జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ హాజరవుతారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బిజెపి నేత ఎ.వినయకుమార్, బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రం సభ్యులతో పాటు, బిజెపి నేతలు నవీన్‌కుమార్, రాజేందర్, అసోసియేషన్ అధ్యక్షుడు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.


CLASSIFIEDS

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, VADLA MAHENDAR CHARY S/o Vadla Ramulu Chary R/o H No 3-108/5/1F, Gokul Nagar, Patancheru, Sangareddy Dist, Telangana-502319, have changed my name to VADLA NANDU.

(Ro.No. 53618)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


**IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT JUDGE AT: SANGAREDDY**
**I.A.NO. 262 OF 2022**
**IN**
**O.S NO. 45 OF 2015**

**BETWEEN:**
Venkatammma @ Lalitha And Others
**......Petitioners/Plaintiffs**
**AND**
V.Ramulamma And Others
**.....Respondents/ Defendants**

To
20 Mohammed Hasan Hussian S/o. Mohammed Musharaf Hussian Aged about 50 years, occ : Business R/o h.no.10-313/15, Fareed cottage, Vijaya nagar colony, Hyderabad.
22 Smt.T.Aparna w/o Ravi, Aged about 50 years, occ : Household, R/o. Rama chandrapuram village & Mandal, Sangareddy District.
24 Smt.Pariyada Vijaya Lakshmi W/o P. Anatha Reddy, Aged about 50 years, occ :House Wife, R/o H.no.6-95/11,Huda Colony, Chanda Nagar,Hyderabad.

**NOTICE**

Take Notice that the Plaintiff filed the Suit for partition and separate possession against the respondents. The case stands posted on 24-02-2023 for your appearance either in person or through an advocate before the Hon'ble III Addl. District Judge at Sangareddy on the said date at 10.30 a.m. if you fails to appear on the said date and time before the said court the case will be decided in your absence.

**// BY ORDER OF THE COURT //**
**JOSHI NARYANA RAO**
**K.RAJASEKHAR REDDY**
**Advocates**
**Sangareddy**

**IN THE COURT OF THE V SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD**
**O.S. No. 1068 OF 2019**

Between:
**Mohammed Jafer ...Plaintiff**
**AND**
**Mrs. Niharika Malapati ...Defendant**

To,
**Mrs. Niharika Malapati,** D/o Ramesh Kumar, The Institute of Preventive Medicines, Public Health Labs & Food Health Administration, Narayanaguda Road, Lingampally, Kachiguda, Hyderabad-500029. T.S.
**Mrs. Niharika Malapati,** W/o A. Venkateshwar, Plot No.174, Flat No.402, Sardar Patel Nagar, Nizampet Road, Kukatpally, R.R.District-500022

*Sir/Madam,*

Please take notice that the Plaintiff filed above suit for recovery of Rs.3,40,000/- against the defendant. The above suit is posted to 06.03.2023 at 10.30 a.m. before the above court and the above suit is posted for your notice, if you fails to appear on the said date and time, the matter will be decided in your absence.

(BY ORDER OF COURT)

**Sd/- Kasoju Yadagiri (AP3045/95)**
**K. Mahipal Reddy,**
**Advocates**
Sri Sai Nilayam, 9-1-33/29/A, Langerhouse, Hyderabad-8.
**Cell: 98488 27443.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: O/O DISTRICT REGISTRAR OF CHITS (SOUTH), ERRAGADDA: HYDERABAD.**
**ABR/C.F.NO. 212 OF 2021**

**BETWEEN:**
**M/s. Shriram Chits Pvt Ltd. BRANCH: SANATH NAGAR**. Rep by its GPA Holder & Divisional Manager, Mr.B.Bhaskar S/o. Late Raghava Reddy, aged about: 49 years.
**..DISPUTANT.**
**A N D**
1. Mr.Kanakanti Rajesh, S/o.Venkatesh, DOB:13-08-1986, W/as.Record Asst. O/o. District Intermediate Education Officer, (DIEO), Medchal-Malkajgiri Dist. R/o.H.No. 12-1-11/1, Sitarambagh, Asif Nagar, Hyderabad. Permanent Address: R/o.H.No. 7-1-309/38/C/1, B.K.Guda, S.R.Nagar, Hyderabad-500038.
2. Mr.Bantu Prabhakar, S/o. Ramulu, DOB:16-04-1967, W/as. Foreman Gr-1, Emp. ID.No.01047323, Rethibowli Division, O/o. Divisional Engineer Electrical OPERATION MEHDIPATNAM, T.S.S.P.D.C.L. Hyderabad. R/o.H.No.7-1-309/ 38/C/1 & 2, B.K.Guda, S.R.Nagar, Hyderabad.
3. Mr.Kududullaha Srikanth, S/o. Bikshapathi, DOB:21-02-1988, W/as. Police Constable, Emp.ID.No.2583032, O/o. Hussaini Alam Police Station, Hyderabad. R/o. H.No.12-1-226, Near Pochamma Temple, Kumarwadi, Asif Nagar, Hyderabad.
4. Mr.K.Narsing Rao, S/o.Late.Anjaiah, DOB:18-9-1971, W/as. Office Subordinate, Emp. No.168, Section: Chief Engineer (M), Special Project Division-II, O/o. Greater Hyderabad Municipal Corporation, Tank Bund, Hyderabad. R/o.H.No.18-3-498/9/1, Shivaji Nagar, Rajanna Bowli, Hyderabad-500053.
5. Mrs.Bantu Ramya, W/o. K.Rajesh, DOB:19-03-1995, Housewife, R/o.H.No.12-1-11/1, Sitarambagh, Asif Nagar, Hyderabad. Permanent Address: R/o.H.No.7-1-309/38/C/1, B.K.Guda, S.R.Nagar, Hyderabad-500038.
**..OPPONENTS.**

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.50,813-00 (Rupees Fifty Thousand Eight Hundred and Thirteen Only) and the same is posted to Date:06-03-2023 for your appearance before the office of the Deputy Registrar of Chits/Arbitrator, (SOUTH), IInd Floor, Nayeem Estate, Erragadda, Hyderabad at 3.00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, on that day the case will be heard and decided exparte.

**(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)**
**M.SHIVA SHEKAR**
**(AP1179/90)**
**M.CHANDRA SEKHAR**
Advocates.
R/O.H.NO.11-3-664/191, PARSIGUTTA,SEC-BAD.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: O/O DISTRICT REGISTRAR OF CHITS (SOUTH), ERRAGADDA:HYDERABAD.**
**ABR/C.F.NO. 213 OF 2021**

**BETWEEN:**
**M/s. Shriram Chits Pvt Ltd. BRANCH:SANATH NAGAR**. Rep by its GPA Holder & Divisional Manager, Mr.B.Bhaskar S/o. Late Raghava Reddy, aged about: 49 years.
**..DISPUTANT.**
**A N D**
1. Mr.Kanakanti Rajesh, S/o.Venkatesh, DOB:13-08-1986, W/as. Record Asst. O/o. District Intermediate Education Officer, (DIEO), Medchal-Malkajgiri Dist. R/o.H. No.12-1-11/1, Sitarambagh, Asif Nagar, Hyderabad. Permanent Address: R/o.H. No.7-1-309/38/C/1, B.K.Guda, S.R.Nagar, Hyderabad-500038.
2. Mr.K.Narsing Rao, S/o.Late.Anjaiah, DOB:18-9-1971, W/as. Office Subordinate, Emp. No.168, Section: Chief Engineer (M), Special Project Division-II, O/o. Greater Hyderabad Municipal Corporation, Tank Bund, Hyderabad. R/o.H.No.18-3-498/9/1, Shivaji Nagar, Rajanna Bowli, Hyderabad-500053.
3. Mr.Manne Kiran Kumar, S/o.Narsing Rao, DOB: 18-09-1991, W/as. Police Constable, Emp.ID.No.2608931, O/o. S.R.Nagar, Police Station, Hyderabad. R/o.H.No.9-8-83/1, Fathe Darwaza, Rajputwadi, Shaikpet, Golconda, Hyderabad-500008.
4. Mr.Kududullaha Srikanth, S/o. Bikshapathi, DOB:21-02-1988, W/as. Police Constable, Emp.ID.No.2583032, O/o. Hussaini Alam Police Station, Hyderabad. R/o.H.No.12-1-226, Near Pochamma Temple, Kumarwadi, Asif Nagar, Hyderabad.
5. Mr.Bantu Prabhakar, S/o. Ramulu, DOB;16-04-1967, W/as. Foreman Gr-1, Emp.ID.No.01047323, Rethibowli Division, O/o. Divisional Engineer Electrical OPERATION MEHDIPATNAM, T.S.S.P.D.C.L. Hyderabad. R/o.H.No.7-1-309/38/C/1 & 2, B.K.Guda, S.R.Nagar, Hyderabad.
**..OPPONENTS.**

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.49,999-00 (Rupees Forty Nine Thousand Nine Hundred and Ninety Nine Only) and the same is posted to Date:06-03-2023 for your appearance before the office of the Deputy Registrar of Chits/Arbitrator, (SOUTH), IInd Floor, Nayeem Estate, Erragadda, Hyderabad at 3.00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, on that day the case will be heard and decided exparte.

**(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)**
**M.SHIVA SHEKAR**
**(AP1179/90)**
**M.CHANDRA SEKHAR**
Advocates.
R/O.H.NO.11-3-664/191, PARSIGUTTA,SEC-BAD.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: O/O DISTRICT REGISTRAR OF CHITS (SOUTH), ERRAGADDA:HYDERABAD.**
**ABR/C.F.NO. 214 OF 2021**

**BETWEEN:**
**M/s. Shriram Chits Pvt Ltd. BRANCH:SANATH NAGAR.**Rep by its GPA Holder & Divisional Manager, Mr.B.Bhaskar S/o. Late Raghava Reddy, aged about: 49 years.
**..DISPUTANT.**
**A N D**
1. Mrs.Bantu Ramya, W/o. K.Rajesh, DOB:19-03-1995, Housewife, R/o.H.No.12-1-11/1, Sitarambagh, Asif Nagar, Hyderabad. Permanent Address: R/o.H. No.7-1-309/38/C/1, B.K.Guda, S.R.Nagar, Hyderabad-500038.
2. Mr.Kanakanti Rajesh, S/o.Venkatesh, DOB:13-08-1986, W/as. Record Asst. O/o. District Intermediate Education Officer, (DIEO), Medchal-Malkajgiri Dist. R/o.H.No. 12-1-11/1, Sitarambagh, Asif Nagar, Hyderabad. Permanent Address: R/o.H. No.7-1-309/38/C/1, B.K.Guda, S.R.Nagar, Hyderabad-500038.
3. Mr.Kaitha Rani, W/o. Srikanth, DOB:09-03-1982, Prop.of M/S.Sri Sai Balaji Collections, # 1-14-228, Balamrai, Ambed kar Society, Sec'bad. R/o.H.No.1-14-228, Balamrai, Ambedkar Society, Sec'bad-500003.
4. Mr.K.Narsing Rao, S/o.Late.Anjaiah, DOB:18-9-1971, W/as. Office Subordinate, Emp. No.168, Section: Chief Engineer (M), Special Project Division-II, O/o. Greater Hyderabad Municipal Corporation, Tank Bund, Hyderabad. R/o.H.No.18-3-498/9/1, Shivaji Nagar, Rajanna Bowli, Hyderabad-500053.
**..OPPONENTS.**

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.59,110-00 (Rupees Fifty Nine Thousand One Hundred and Ten Only) and the same is posted to Date:06-03-2023 for your appearance before the office of the Deputy Registrar of Chits/Arbitrator, (SOUTH), IInd Floor, Nayeem Estate, Erragadda, Hyderabad at 3.00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, on that day the case will be heard and decided exparte.

**(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)**
**M.SHIVA SHEKAR**
**(AP1179/90)**
**M.CHANDRA SEKHAR**
Advocates.
R/O.H.NO.11-3-664/191, PARSIGUTTA,SEC-BAD.

## కెసిఆర్ పాలనను ప్రభుత్వాన్ని బొంద పెడతాం : కాంగ్రెస్



హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో పాల్గొన్న దేప భాస్కర్‌రెడ్డి, చల్ల నరసింహారెడ్డి తదితరులు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** తెలంగాణలో కెసిఆర్ రాక్షస పాలనను బొంద పెడతామని డిసిసి అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశాలమేరకు ఆర్‌కె పురంలో బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్ర నిర్వహించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహానికి పూలమాలవేసి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడప గడపకు తిరిగి ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలకు వివరించామన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దేపసురేఖ భాస్కర్‌రెడ్డి, బడంగ్‌పేట్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుకా ఉపేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పున్నా గణేష్ నేత, బంగారు బాబు, బండి మధు, ఎన్ఎస్‌యుఐ శివ, ధనరాజ్‌గౌడ్, వంగేటి ప్రభాకర్‌రెడ్డి, సామిడి గోపాల్‌రెడ్డి, కృష్ణ నాయక్, కార్పొరేటర్లు చల్ల బాల్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## ధర్మబిక్షం సేవలు చిరస్మరణీయం : కాచం



ధర్మబిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాచం సత్యనారాయణ

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరుడు, అలుపెరుగని కమ్యూనిస్టు సిద్ధాంతవాది బొమ్మగాని ధర్మబిక్షం సేవలు చిరస్మరణీయమని తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు డాక్టర్ కాచం సత్యనారాయణ పేర్కొన్నారు. ధర్మబిక్షం 101వ జయంతి సందర్భంగా చైతన్యపురిలోని టీఎఫ్ టీయూ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మబిక్షం ఎంతో గొప్ప పోరాట యోధుడని, 1993లో 11వ లోక్ సభ ఎన్నికల్లో నల్లగొండ నుండి 480మంది ఫ్లోరైడ్ బాధితులు పోటీ చేసినప్పటికీ సిపిఐ నుంచి పోటీ చేసి 76వేల ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాచం సాయి, ఇరుగు శ్రీధర్, పురేందర్ నేత, పి. శివకుమార్, జగదీష్, చింతపల్లి రాజ్ కుమార్, సాయిసుధ, శైలజ పాల్గొన్నారు.

## నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలి : కాంగ్రెస్



జోడోయాత్రలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు


**ఉప్పల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్‌లపేరుతో రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు బుధవారం బీరప్పగడ్డ మండే మార్కెట్ నుంచి హాత్‌సే హాత్ జోడో యాత్ర చేపట్టారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు మోసం చేస్తున్నాయని, ఇంతవరకు ఒక్కరికి కూడా డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధులు మేకల శివారెడ్డి, ఎం.డి.తౌఫిక్, సీనియర్ నాయకులు కంది ఆగిరెడ్డి, కృష్ణారెడ్డి, బోరంపేట కృష్ణ, గుమిడెల్లి నారాయణ, బిక్కుమళ్ల అంజయ్యగుప్త, చెన్‌రెడ్డి రఘుపతి రెడ్డి, తవిడబోయిన గిరిబాబు, తెల్కల మోహన్‌రెడ్డి, ఆగం రెడ్డి, ఈగ అంజయ్య, గుమిడెల్లి కృష్ణ, ఖాజా, ఎం.డి.షఫీ, లుకాస్, మంచాల రఘు, కొంపల్లి బాలరాజు, బాకారం లక్ష్మణ్, అకారపు అరుణ్‌కుమార్, అమరేశ్వరి, లింగంపల్లి రామకృష్ణ, జలీల్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

### హ్యాండ్ రైటింగ్ పోటీల విజేతలకు బహుమతులు



బహుమతులు, సర్టిఫికెట్లు అందుకుంటున్న విద్యార్థులు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** ఆయాత్ స్మార్ట్ లర్నింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి హ్యాండ్ రైటింగ్ పోటీల్లో ప్రథమ స్థానాలు సాధించిన జిల్లెలగూడ లార్డ్స్ పాఠశాల విద్యార్థులు సాయికృతి, శిల్ప, జసి ్రకలకు బుధవారం లార్డ్స్ గ్రూపు విద్యా సంస్థల ఛైర్మన్ సిద్దాల బీరప్ప ట్రోఫీలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి లార్డ్స్ విద్యా సంస్థలు కృషి చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సతీష్‌కుమార్, ఆయాత్ మేనేజర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్ర మోతిలాల్‌నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి రాందాస్‌తేజ పాల్గొన్నారు. (ప్రభాతవార్త, సైదాబాద్)

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ది చెప్పాలి : వద్దిగల్ల బాబు



సేవాలాల్ జయంతిని నిర్వహిస్తున్న బాబు తదితరులు

**తుర్కయంజాల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** మునుగోడు ఎలక్షన్లలో మాట ఇచ్చిన గిరిజన బంధుకు బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదని తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిఎస్‌పి అధ్యక్షులు వదిగళ్ల బాబు పేర్కొన్నారు. అదేవిధంగా తుర్కయంజాల్ చౌరస్తాలో సంత్ సేవలాల్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ మునుగోడు ఎలక్షన్లముందు మాట ఇచ్చిన గిరిజన బంధుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడంతో ఈ బారాస ప్రభుత్వానికి గిరిజనుల మీద వున్న ఆసక్తికి నిదర్శనమని, ప్రతి ఎన్నికల ముందు హామీలు, నోటిఫికేషన్ పేరుల మీద ప్రజా వ్యతిరేకతను కప్పి పుచ్చుకోవడం ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి షరా మామూలుగా మారిందని రానున్న ఎన్నికల్లో ఈ పార్టీలకు బుద్దిచెప్పాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేతరి కుమార్, పట్నం రమేష్ కురుమ, బుతం రమణ, లావంగి రాజు, రవి, గిరిజనులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం కంటి వెలుగు : గీత



కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ గీత

**ఉప్పల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం చిలుకానగర్ డివిజన్‌లో మున్సిపల్ రిసోర్స్‌పర్సన్‌లతో కలిసి బస్తీలలో పలుకాలనీలో పర్యటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతి బస్తీలలో పర్యటించి కంటి వెలుగు గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. కంటివెలుగు కార్యక్రమంలో ఉచితంగా కంటి పరీక్షలు చేయడంతోపాటు, కంటి అద్దాలు అందజేస్తున్నారని తెలిపారు. ప్రతిఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, కె.జగన్, రామానుజం, గూడురు రమేష్, కాలనీ సంఘం నేతలు పాల్గొన్నారు.

### జిహెచ్‌ఎంసి బిజెపి విప్‌గా భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి జిహెచ్‌ఎంసి బిజెపి విప్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ బిజెపి కార్యాలయ కార్యదర్శి ప్రకటన జారీ చేసారు. జిహెచ్‌ఎంసి బిజెపివిప్‌గా నియమితులైన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తనకు ఈ పదవి అప్పగించినందుకు బిజెపి కేంద్ర, రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు.

### శ్రీ భవాని మాత, శంకరస్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు

**మలక్‌పేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** దిల్‌సుక్‌నగర్ శ్రీ భవాని మాత, శ్రీ భవాని శంకరస్వామి దేవాలయంలో ఈ నెల 18వ తేదీన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీఅధ్యక్షుడు జి.లక్ష్మినారాయణ, సభ్యులు చంద్రకుమార్, వెంకటేశ్వరరావు, హరిగోవింద్ ప్రసాద్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా 18వతేదీన ప్రత్యేకఅభిషేకాలు, రుద్రాభిషేకం, రుద్రహోమం, 19వ తేదీన శివపార్వతుల కళ్యాణోత్సవం, అన్న ప్రసాద వితరణ, అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమెల్సీ బొగ్గారపు దయానంద్, కార్పొరేటర్ రంగ నర్సింహ్మాగుప్త, జిన్నారం విఠల్‌రెడ్డి, బొక్క నాగిరెడ్డి తదితరులు విచ్చేయనున్నట్లు తెలిపారు.

## రైతులకు ఎకరాకు 800 గజాలు ఇవ్వాలి : రైతు సంఘం నాయకులు

**తుర్కయంజాల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని నెర్రపల్లి గ్రామంలోని రైతులకు ప్రభుత్వం సేకరిస్తున్న భూమినుండి ఎకరా భూమికి ఎనిమిది వందల గజాల చొప్పున ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓను కలిసి వివరించారు. ఇందుకు స్పందించిన ఆర్డీవో 600 గజాలు ఇస్తామని ఒప్పందం చేసారు. దీంతో జిల్లా రైతు సంఘం నాయకులు బి.మధుసూదన్‌రెడ్డి, ఎం.రామకృష్ణారెడ్డి, సిహెచ్ ముసిలయ్య, రైతు సంఘం నెర్రెపల్లి గ్రామ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో చర్చించి ఎకరాకు 800 గజాలు ఇవ్వాల్సిందేనని కోరారు. ఈ విషయాన్ని పై అధికారులతో చర్చించి రైతులకు తగిన సహాయం అందజేస్తామని ఆర్డీవో హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామరైతు సంఘం కమిటీసభ్యులు. దుబ్బాక లింగం, ఐలయ్య, దాసు, బాలయ్య, రంగయ్య, జంగయ్య, నరసింహ, మల్లయ్య, ఆకుల కిష్టయ్య పాల్గొన్నారు.

### జిల్లా సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్‌నేషనల్ సివిల్ రైట్స్ కార్యాలయం ప్రారంభం

**జవహర్‌నగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని జవహర్‌నగర్‌లో జిల్లా సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్‌నేషనల్ సివిల్ రైట్స్ కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షులు రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఈ కార్యాలయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జిల్లా పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ కరీం, సురేష్ కుమార్, ఉపాధ్యక్షులు, గఫూర్ ఖాన్, వెంకటాద్రి స్వామి, కాజాపాషా, మహిళా అధ్యక్షురాలు వసంత, రౌతు అశోక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### జవహర్‌నగర్ సీఐగా సీతారాం బాధ్యతలు

**జవహర్‌నగర్ ఫిబ్రవరి15 ప్రభాతవార్త:** జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల అదుపునకు కృషి చేస్తానని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీతారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల అదుపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం జవహర్‌నగర్ సీఐగా బాధ్యతలు స్వీకరించి పోలీస్‌స్టేషన్ పరిధిలో నేరాలు, ఆకతాయిల అదుపు, గుండాయిజానికి పూర్తిగా చెక్ పెట్టడం జరుగుతుందని అన్నారు. మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రజా నాయకుడు ధర్మబిక్షం



ధర్మబిక్షం విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిపిఐ నాయకులు

**అబ్దుల్లాపూర్‌మెట్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరులు మాజీ శాసనసభ్యులు, మాజీ ఎంపీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గీత పనివాళ్ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ప్రజల మనిషి కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం 101వ జయంతి సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్టు మండల ప్రధాన చౌరస్తాలో గల విగ్రహం నికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రవీంద్రచారి, ముత్యాల యాదిరెడ్డి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవీంద్రచారి మాట్లాడుతూ భూమికోసం బుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రధాన భూమిక పోషించి వందలాది ఎకరాల భూములను పేదలకు పంచిన ప్రజల నాయకుడు, నైజాం సర్కార్‌ను ఎదిరించి అజ్ఞాత జీవితం గడిపిన కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీకౌన్సిలర్ హరిసింగ్ నాయక్, కేతరాజు నరసింహ, దాసరి ప్రసాద్, నారాయణ పుల్లయ్య, యాదగిరి, నిరంజన్, చందన, సిపిఐ వాలంటీర్స్ పాల్గొన్నారు

### నాదర్‌గుల్‌లో రైతు వేదిక ఏర్పాటుకు కృషి: మంత్రి సబితారెడ్డి



మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్న మర్రి నర్సింహారెడ్డి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని నాదర్‌గుల్ పరిధిలో రైతు వేదిక ఏర్పాటుకు కృషి చేస్తానని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. నాదర్‌గుల్ కేంద్రంగా పని చేస్తున్న భాగ్యనగర్ రైతు సహకార సంఘానికి ఛైర్మన్‌గా మర్రి నర్సింహారెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టి 3 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆయన మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి రైతులకు సేవ చేసే అవకాశాన్ని కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రైతుల కోసం నాదర్‌గుల్ పరిధిలో విత్తనాలు, ఎరువులు నిల్వచేసుకోవడానికి గోదాం ఏర్పాటు, రైతు వేదిక కోసం అవసరమైన స్థలాన్ని పరిశీలింపజేస్తానని ఆమె హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పెద్దబావి మోహన్ రెడ్డి, చప్పిడి కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**రామంతాపూర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** రామంతాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఎఇ రాములు తెలిపారు. రామంతాపూర్ చర్చికాలనీ ఫీడర్ పరిధిలోని లక్ష్మినారాయణకాలనీ, ఐడిఏ ఫీడర్ పరిధిలో గురువారం ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలవరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. చర్చికాలనీ పరిధిలోని ప్రగతినగర్, నెహ్రూనగర్, మార్కెట్, భరత్‌నగర్, ఆనంద్‌నగర్, సత్యనారాయణస్వామి దేవాలయం, చర్చికాలనీ, టివికాలనీ, గాంధీనగర్, నేతాజీనగర్, అరవింద్‌నగర్, శ్రీరమణపురం, రాజేంద్రనగర్, శ్రీరామ కాలనీ ఉదయం 10 గంటలనుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, లక్ష్మినారాయణకాలనీ పరిధిలోని దూరదర్శన్, సాయి చిత్రనగర్, హైదరాబాద్ పబ్లిక్‌స్కూల్, ఎస్ఇటి, హోమియో కళాశాల ప్రాంతాల్లో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని సూచించారు.

### పార్టీని నమ్ముకున్న వారికి గుర్తింపు ఇవ్వాలి: కోట్ల శ్రీనివాస్



మాణిక్‌రావు థాక్రేను కలిసిన టిపిసిసి కార్యదర్శి కోట్ల శ్రీనివాస్

**సైదాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** పార్టీని నమ్ముకుని కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాలని టిపిసిసి కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ బుధవారం తెలంగాణా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంఛార్జి మాణిక్‌రావు థాక్రేను కోరారు. పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు ఇవ్వడంతో పాటు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ పార్టీకి నష్టం కలిగించే వారిని పార్టీ నుంచి తొలగించాలని ఆయన థాక్రేను కోరారు.

## కేంద్ర ప్రభుత్వ హెల్త్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలి




ర్యాలీ నిర్వహిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి తదితరులు

**మలక్‌పేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్, శాలివాహననగర్ యుపిహెచ్‌సి ఆధ్వర్యంలో శాలివాహననగర్‌లో నిర్వహించిన ర్యాలీకి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి నెల 14వ తేదీన ఆయుష్మాన్ భారత్ హెల్త్ పథకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా సేవ్ సాయిల్ మూవ్‌మెంట్‌కు ఆమె మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ బిర్జిస్‌ఉన్నిసా, డాక్టర్ తరుణ్, పిహెచ్‌ఎన్ చంద్రకళ, స్టాఫ్ నర్స్ కళావతి, నాయకులు మల్లేష్, దినేష్, ఉదయ్, సేవ్ సాయిల్ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నియంతృత్వ పాలన: బిజెపి




సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్వేతమధుకర్‌రెడ్డి

**సైదాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో తెలంగాణాలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని భాగ్యనగర్ జిల్లా ఇంఛార్జి కెవిఎల్ఎన్ రాజు, ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డిలు అన్నారు. ప్రజాగోస-బిజెపి భరోసా పేరుతో బిజెపి నిర్వహిస్తున్న సమావేశాల్లో భాగంగా ఐఎస్ సదన్ డివిజన్ వైశాలినగర్‌లో జరిగిన సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీఅయిందని, నియంతృత్వ పాలన నడుస్తుందని ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి, అధికార ప్రతినిధి వీరేంద్రబాబు, బూత్ అధ్యక్షులు శరత్ చంద్ర, గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వస్తామనే విశ్వాసంతో పని చేయాలి



సమావేశంలో ప్రసంగిస్తున్న కదారి జంగయ్య యాదవ్

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** వచ్చేఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందనే విశ్వాసంతో పార్టీ శ్రేణులు పనిచేయాలని పార్టీ రాష్ట్ర నాయకులు కదారి జంగయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ప్రజా గోస- బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా బడంగ్‌పేట్‌లోని శక్తి కేంద్రంలో ఇంఛార్జి గౌర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. దేశరక్షణ, ప్రజలసంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్న కేంద్రంలోని మోడి ప్రభుత్వం స్ఫూర్తిగా రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి పార్టీ శ్రేణులు కంకణబద్ధులై పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సామ సంజీవరెడ్డి, జిల్లాఉపాధ్యక్షుడు గుర్రం మల్లారెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి, ఏనుగు రాంరెడ్డి, స్థానిక కార్పొరేటర్లు గౌర రమాదేవి శ్రీనివాస్, బంగారు అనితారాణి ప్రభాకర్‌లతో పాటు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, చిత్రం శ్రీనివాస్, దేశపాక జగన్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం కార్యదర్శిగా విజయగౌడ్

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా కొత్తపేటకు చెందిన విజయ గౌడ్ నియామకమయ్యారు ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణరావు బుధవారం విజయ గౌడ్ ను రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌడ సంఘం అభ్యున్నతి కోసం కృషి చేస్తామన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముగుళ్ల అశోక్ గౌడ్, రాష్ట్ర నాయకులు నాచగోని రాజయ్యగౌడ్, అనురాధ సహాయ సహకారాలతో ముందుకు వెళ్తామన్నారు.

### మలక్‌పేట బిజెపి టికెట్ తనకు కేటాయించాలి : మహిపాల్‌రెడ్డి

**మలక్‌పేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** మలక్‌పేట నియోజకవర్గం బిజెపిటికెట్ తనకు కేటాయించాలని బిజెపిరాష్ట్ర మాజీ ట్రేడ్ సెల్ సభ్యుడు సామ మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మూసారాంబాగ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1972నుండి జనసంఘ్‌లో కార్యకర్తగా పనిచేసానని, బిజెపికి పలుసంవత్సరాలనుండి సేవలు అందిస్తున్నానని, స్థానికుడైన తనకు ప్రజల్లో మంచి ఆదరణ ఉందని టికెట్‌ఇస్తే విజయం సాధిస్తానని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తనకు లేదా తనసోదరుడు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ సభ్యుడు సామ తిరుమల్‌రెడ్డికి బిజెపి టికెట్టు కేటాయించాల ని డిమాండ్ చేసారు.

### జీహెచ్‌ఎంసీ బీజెపి కోశాధికారిగా కార్పొరేటర్ రాజ్యలక్ష్మి నియామకం

**నేరేడ్‌మెట్ ఫిబ్రవరి15 ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసి బీజెపి కోశాధికారిగా వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి నియమితులయ్యారు. బీజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్ ఆదేశాల మేరకు నియమించడం జరిగిందన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని అప్పగించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వాలి: సిపిఐ

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని లెనినగర్‌లోనున్న బాలాపూర్ మండల పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి అయోధ్య వెంకట రమణారెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారి తదితరులు మాజీఎంపి స్వర్గీయ ధర్మభిక్షం 101వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరరం వారు మాట్లాడుతూ అర్హులైన పేదలకు పింఛన్లు, రేషన్‌కార్డులు, డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇచ్చి ఆదుకోవాలన్నారు. పేదల పక్షాన పార్టీ నిలబడి పోరాడుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దశరథ్, శంకర్, రాజు, షుక్రు నాయక్, మిర్యాల లక్ష్మమ్మ, రజియాబేగం, అంజయ్య పాల్గొన్నారు.

### బిజెపి జిహెచ్‌ఎంసి అధికార ప్రతినిధిగా ఆకుల శ్రీవాణి

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** జిహెచ్‌ఎంసి బిజెపి అధికార ప్రతినిధిగా సర్వర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్‌కుమార్ నియామకమయ్యారు. జిహెచ్‌ఎంసి అధికారప్రతినిధిగా నియమించినందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. వారి నాయకత్వంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే అహ్మద్ బలాల



వెస్ట్ ప్రశాంత్‌నగర్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బలాల, మాజీ కార్పొరేటర్ సునరితారెడ్డి, షఫీ తదితరులు

**మలక్‌పేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. వెస్ట్ ప్రశాంత్‌నగర్‌లో మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి, ఎంఐఎం నాయకుడు సైపుద్దీన్ షఫీ, వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు పేర్కొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే బలాల అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో చల్లూరి రఘునందన్‌రెడ్డి, అభిషేకం, గౌర శశిధర్, నరేష్, డిఇ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

**కళాశాల నిర్మాణ పనుల పరిశీలన...** చంచల్‌గూడలో నిర్మితమవుతున్న డిగ్రీకళాశాల నిర్మాణ పనులను ఎమ్మెల్యే అహ్మద్ బలాల పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరితగతిన నిర్మాణ పనులను చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణమునకై యాగం నిర్వహించడం అభినందనీయం



యాగం పనులను పర్యవేక్షిస్తున్న లచ్చిరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** బి.యన్‌రెడ్డినగర్ డివిజన్, సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేస్ 2 కాలనీలోని శ్రీ రేణుక రాజేశ్వరీపీఠం జగన్మాత సేవలో మొల్లూరి నవీన్ శర్మ ఆధ్వర్యంలో 17వ తేదీనుండి 19వ తేదీవరకు నిర్వహిస్తున్న మాన్యు రుద్ర సహిత నవ చండీ మహాయాగం కొరకు జరుగుతున్న పనులను డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణమునకై గత రెండు సంవత్సరాలుగా శతచండీ మహాయాగం, రుద్ర సహిత త్రిశ చండీయాగాన్ని నిర్వహించి, ఈ సంవత్సరం మాన్యు రుద్ర సహిత నవచండి మహాయాగం నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ భూములను కాపాడాలని వినతి



తహశీల్దార్‌కి వినతిపత్రం సమర్పిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

**హయత్‌నగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** డివిజన్ పరిధిలోని ప్రభుత్వభూములను పరిరక్షించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ హయత్‌నగర్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్ రెడ్డి బుధవారం హయత్‌నగర్ తహశీల్దార్ సంధ్యారాణికి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ భూములను ఆక్రమించి కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, నాయకులు నిర్మాణాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. అలాంటివాటిని సామాన్య, మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేసిన తరువాత వాటిపై అధికారులు చర్యలు తీసుకోవడంతో వారు నష్టపోతున్నారని వివరించారు. న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ భూములను గుర్తించి వాటికి హద్దులను ఏర్పాటు చేసి ఫెన్సింగ్ వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజ్జి శ్రీనివాస్‌యాదవ్, హనుమంతు, గోపి పాల్గొన్నారు.

## బీజేపీని అధికారంలోకి తీసుకు రావడమే లక్ష్యంగా పని చేయాలి



సమావేశంలో కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి, నాయకులు

**హయత్‌నగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** టీఆర్ఎస్ నిరంకుశ పాలనకు రానున్న ఎన్నికల్లో చరమగీతం పాడాలని... ఈ క్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో కష్టించి పనిచేయాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్‌రెడ్డి అన్నారు. పార్టీ రాష్ట్రశాఖ పిలుపుమేరకు హయత్ నగర్‌లోని తన నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్వకుంట్ల పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారుతోందన్నారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు లక్షల కోట్లు కూడబెట్టుకోవడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు తాయిలాలు ప్రకటిస్తూ ఓట్లుదండుకోవడమే లక్ష్యంగా పనిచేస్తూ రాష్ట్రాన్ని దివాళా తీయిస్తున్నారని మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో బిఆర్ఎస్ వైఫల్యాలు, మోసాలను ప్రజలకు వివరించి ఆ పార్టీని గద్దె దించి వచ్చే ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కార్య క్రమంలో నాయకులు బండారి భాస్కర్, ఉగాది ఎల్లప్ప, పారంద మహేష్, యాదగిరిగౌడ్, గోవిందాచారి పాల్గొన్నారు.



సీఐగా బాధ్యతలు స్వీకరించిన బి.రవికుమార్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును కలిసి మొక్కను అందజేస్తున్న దృశ్యం. (ప్రభాతవార్త, మల్కాజిగిరి)